# కరెంట్ అఫైర్స్

## అంతర్జాతీయం

**1.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) సముద్ర మార్గాల విషయంలో చైనా అనుసరిస్తున్న ఆధిపత్య ధోరణిని సవాలు చేసేందుకు అమెరికా 2019, ఫిబ్రవరి 11న యూఎస్ఎస్ స్ప్రువాన్స్, యూఎస్ఎస్ ప్రెబుల్ అనే రెండు క్షిపణి విధ్వంసక నౌకలను దక్షిణ చైనా సముద్రంలోని వివాదాస్పద స్ప్రాట్లీ దీవుల వద్దకు తరలించింది.

బి) చిన్న చిన్న దీవులతో పాటు వందకు పైగా పగడపు దీవుల (రీఫ్స్) సమాహారమైన వివాదాస్పద స్ప్రాట్లీ దీవులు ఫిలిప్పీన్స్, మలేషియా, దక్షిణ వియత్నాం తీర ప్రాంతాలకు సమీపంలో ఉన్నాయి.

సి) ఇవి తమ దీవులని తైవాన్, ఫిలిప్పీన్స్, బ్రూనై, మలేషియా, వియత్నాం చెబుతున్నాయి. ఈ దీవులన్నీ తమవేనని చైనా వాదిస్తోంది.

1) ఎ, బి 2) ఎ మాత్రమే 3) ఎ, సి 4) పైవన్నీ

**2.** 1979లో ఏ దేశంలో చోటు చేసుకున్న ఇస్లామిక్ విప్లవానికి 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 2019, ఫిబ్రవరి 11న ఆ దేశ రాజధానిలో భారీ బహిరంగ సభను నిర్వహించారు?

1) సౌదీ అరేబియా 2) ఉత్తర కొరియా 3) ఇరాన్ 4) ఇండోనేషియా

**3.** ప్రపంచ ప్రఖ్యాత 86వ లెమన్ ఫెస్టివల్‌ను 2019, ఫిబ్రవరి 16 నుంచి మార్చి 3 వరకు ఏ దేశంలోని మెంటోన్ నగరంలో నిర్వహిస్తున్నారు?

1) అమెరికా 2) ఫ్రాన్స్ 3) జర్మనీ 4) చైనా

**4.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ప్రపంచ రేడియో దినోత్సవాన్ని 2012 నుంచి ఏటా ఫిబ్రవరి 13న యునెస్కో నిర్వహిస్తోంది. 2019లో 8వ రేడియో దినోత్సవాన్ని నిర్వహించారు.

బి) 'డైలాగ్, టాలరెన్స్ అండ్ పీస్' అనే థీమ్‌తో 2019లో ప్రపంచ రేడియో దినోత్సవాన్ని నిర్వహించారు.

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఏదీ సరికాదు 4) ఎ, బి సరైనవే

**5.** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాంగ్రెస్ ఉభయ సభలను ఉద్దేశించి ఏ రోజున ప్రసంగించారు?

1) 2019, ఫిబ్రవరి 6 2) 2019, ఫిబ్రవరి 8

3) 2019, ఫిబ్రవరి 10 4) 2019, ఫిబ్రవరి 12

**6.** ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) విడుదల చేసిన గ్లోబల్ రిస్క్స్ - 2019 నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా జీడీపీ పెరుగుదల 2018లో ఎంత శాతంగా ఉంది?

1) 2% 2) 2.2% 3) 2.4% 4) 2.6%

**సమాధానాలు:** 1-4; 2-3; 3-2; 4-4; 5-1; 6-3.

## జాతీయం

**1.** అమెరికాకు చెందిన బోయింగ్ సంస్థ నిర్మించిన శక్తిమంతమైన 4 చినూక్ సీహెచ్ 47 ఎఫ్(ఐ) హెవీలిఫ్ట్ హెలికాప్టర్లు 2019, ఫిబ్రవరి 10న గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు చేరుకున్నాయి. మొత్తం 15 చినూక్ హెలికాప్టర్ల కొనుగోలుకు భారత ప్రభుత్వం ఎప్పుడు అమెరికాతో ఒప్పందం కుదుర్చుకుంది?

1) 2015 2) 2016 3) 2017 4) 2018

**2.** ఓపెన్ ఎక్రేజ్ లైసెన్సింగ్ విధానం (ఓఏఎల్‌పీ) మూడో విడత వేలంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎన్ని చమురు, గ్యాస్, సీబీఎం (కోల్ బెడ్ మీథేన్) బ్లాకులను అందుబాటులో ఉంచింది?

1) 21 2) 23 3) 25 4) 27

**3.** ఇస్కాన్ (ISKCON - ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్‌నెస్) నిధులతో నడిచే స్వచ్ఛంద సంస్థ 'అక్షయపాత్ర' 2019, ఫిబ్రవరి 11 నాటికి ఎంత మందికి ఆహారాన్ని అందించిన ఘనతను సొంతం చేసుకుంది?

1) 100 కోట్లు 2) 200 కోట్లు 3) 300 కోట్లు 4) 400 కోట్లు

**4.** 'రిజిస్ట్రేషన్ ఆఫ్ మ్యారేజ్ ఆఫ్ ఎన్ఆర్ఐ బిల్ - 2019' ప్రకారం భారతీయ యువతులను వివాహం చేసుకునే ప్రవాస భారతీయులు ఎన్ని రోజుల్లోగా తమ పెళ్లిని తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలి?

1) 10 2) 20 3) 30 4) 40

**5.** 'ప్రపంచ సుస్థిరాభివృద్ధి సదస్సు - 2019' ని ఎక్కడ నిర్వహించారు?

1) బెంగళూరు 2) హైదరాబాద్ 3) జయపుర 4) దిల్లీ

**6.** వినియోగదారులు కోరుకునే చెల్లింపు ఛానళ్ల ఎంపిక గడువును ట్రాయ్ ఎప్పటివరకు పొడిగించింది?

1) 2019, ఫిబ్రవరి 28 2) 2019, మార్చి 31

3) 2019, ఏప్రిల్ 30 4) 2019, మే 31

**7.** 16వ లోక్‌సభలో 219 బిల్లులు ప్రవేశపెట్టగా వాటిలో ఎన్ని బిల్లులకు ఆమోదం లభించినట్లు 2019, ఫిబ్రవరి 13న ప్రధాని నరేంద్ర మోదీ 16వ లోక్‌సభలో తన చివరి ప్రసంగంలో పేర్కొన్నారు?

1) 203 2) 205 3) 207 4) 209

**8.** షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) సమగ్ర అభివృద్ధి కార్యక్రమం కింద చేపడుతున్న ఉప పథకాలను ఎప్పటివరకు కొనసాగించడానికి ఇటీవల సీసీఈఏ ఆమోదం తెలిపింది?

1) 2020, మార్చి 31 2) 2021, మార్చి 31

3) 2022, మార్చి 31 4) 2023, మార్చి 31

**9.** గత అయిదేళ్లలో ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలకు ఎంత మొత్తాన్ని ఖర్చు చేసినట్లు కేంద్రంలోని ఎన్డీయే సర్కారు వెల్లడించింది?

1) రూ. 3,044 కోట్లు 2) రూ. 3,144 కోట్లు

3) రూ. 3,244 కోట్లు 4) రూ. 3,344 కోట్లు

**10.** దిల్లీ - వారణాసి నగరాల మధ్య ప్రయాణించే దేశీయ తొలి సెమీ హైస్పీడ్ రైలు 'వందేభారత్ ఎక్స్‌ప్రెస్' ను ప్రధాని మోదీ ఏ రోజున దిల్లీలో ప్రారంభించారు?

1) 2019, ఫిబ్రవరి 12 2) 2019, ఫిబ్రవరి 13

3) 2019, ఫిబ్రవరి 14 4) 2019, ఫిబ్రవరి 15

**సమాధానాలు:** 1-1; 2-2; 3-3; 4-3; 5-4; 6-2; 7-1; 8-1; 9-1; 10-4.

## రాష్ట్రీయం

**1.** 2019, ఫిబ్రవరి 8న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన 'విజన్ 2029 వెర్షన్ 2.0' దార్శనిక పత్రంలో ఎన్ని ప్రగతి సోపానాలను ఎంచుకున్నారు?

1) 11 2) 13 3) 15 4) 17

**2.** ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో 4 లక్షల ఇళ్ల గృహప్రవేశ మహోత్సవాన్ని ఏ రోజున నిర్వహించారు?

1) 2019, ఫిబ్రవరి 8 2) 2019, ఫిబ్రవరి 9

3) 2019, ఫిబ్రవరి 10 4) 2019, ఫిబ్రవరి 11

**3.** దక్షిణ మధ్య ప్రాంత సాంస్కృతిక కేంద్రం (ఎస్‌సీజెడ్‌సీసీ) ఆధ్వర్యంలో 2019, ఫిబ్రవరి 14 నుంచి 17 వరకు ఆక్టేవ్ (అష్టపది) ఫెస్టివల్ పేరిట ఈశాన్య రాష్ట్రాల వేడుకను ఎక్కడ నిర్వహించారు?

1) హైదరాబాద్ 2) విశాఖపట్నం 3) బెంగళూరు 4) చెన్నై

**4.** స్వచ్ఛత ఎక్సలెన్సీ అవార్డులను ఇటీవల స్వచ్ఛ భారత్ మిషన్ ఏ నగరానికి ప్రకటించింది?

1) విజయవాడ 2) చెన్నై 3) బెంగళూరు 4) హైదరాబాద్

**5.** ప్రత్యేక హోదాతో పాటు, విభజన చట్టంలో చెప్పిన 18 పెండింగ్ అంశాల పరిష్కారం కోసం దిల్లీలోని ఏపీ భవన్‌లో సీఎం చంద్రబాబు 12వ ధర్మపోరాట దీక్షను ఏ రోజున నిర్వహించారు?

1) 2019, ఫిబ్రవరి 10
2) 2019, ఫిబ్రవరి 11
3) 2019, ఫిబ్రవరి 13
4) 2019, ఫిబ్రవరి 14

**6.** ఆంధ్రప్రదేశ్‌లో ఏ పట్టణాభివృద్ధి సంస్థను కొత్తగా ఏర్పాటు చేస్తూ 2019, ఫిబ్రవరి 12న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది?

ఎ) శ్రీకాకుళం బి) బొబ్బిలి సి) చిత్తూరు డి) పలమనేరు

1) ఎ, బి మాత్రమే 2) ఎ, సి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) పైవన్నీ

**7.** గుంటూరు జిల్లా అమరావతి మండలం వైకుంఠపురం వద్ద కృష్ణానదిపై నిర్మించనున్న వైకుంఠపురం బ్యారేజీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ రోజున శంకుస్థాపన చేశారు?

1) 2019, ఫిబ్రవరి 11
2) 2019, ఫిబ్రవరి 12
3) 2019, ఫిబ్రవరి 13
4) 2019, ఫిబ్రవరి 14

**8.** కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించిన గణాంకాల ప్రకారం విమాన ప్రయాణికుల సంఖ్యాపరంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వరుసగా దేశంలో ఏయే స్థానాల్లో నిలిచాయి?

1) 3, 10 2) 4, 11 3) 5, 12 4) 6, 13

**9.** తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ (టీఎస్ఎల్ఎస్ఏ) ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఎవరిని గవర్నర్ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ నియమించారు?

1) జస్టిస్ పి.రామసుబ్రమణియన్
2) జస్టిస్ ఆర్.ఇలంగోవన్
3) జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్
4) జస్టిస్ ఆర్.శేషసాయి

**10.** తెలంగాణలోని ఏ వెనుకబడిన జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఇటీవల కేంద్ర హోంశాఖ దత్తత తీసుకుంది?

ఎ) భద్రాద్రి కొత్తగూడెం
బి) జయశంకర్ భూపాలపల్లి
సి) కుమరంభీమ్ ఆసిఫాబాద్
డి) జోగులాంబ గద్వాల

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) పైవన్నీ

**సమాధానాలు:** 1-2; 2-2; 3-1; 4-4; 5-2; 6-4; 7-3; 8-4; 9-3; 10-1.

## ఇతరాలు

**1.** అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా ఇటీవల ఏ భారత క్రికెటర్ రికార్డు సృష్టించాడు?

1) విరాట్ కోహ్లీ 2) రోహిత్ శర్మ 3) మహేంద్రసింగ్ ధోని 4) శిఖర్ ధావన్

**2.** ఇటీవల ప్రదానం చేసిన 61వ గ్రామీ పురస్కారాల్లో బెస్ట్ ర్యాప్ ఆల్బమ్ పురస్కారాన్ని ఏ ఆల్బమ్ గెలుచుకుంది?

1) స్వీటెనర్
2) దిస్ ఈజ్ అమెరికా
3) ఇన్వేజన్ ఆఫ్ ప్రైవసీ
4) షాలో

**3.** అసాధారణ వేగంతో తనదైన మాతృ నక్షత్రంలోకి విలీనమైపోతున్న ఏ గ్రహాన్ని ఇటీవల హబుల్ స్పేస్ టెలీస్కోప్ చిత్రీకరించింది?

1) జీజె 1470బి 2) జీజె 2470బి 3) జీజె 3470బి 4) జీజె 4470బి

**4.** 2019, ఫిబ్రవరి 11 నుంచి 13 వరకు మూడు రోజులపాటు అంతర్జాతీయ ఆయిల్ అండ్ గ్యాస్ సదస్సు 'పెట్రోటెక్ 2019' ని ఎక్కడ నిర్వహించారు?

1) దిల్లీ 2) వియన్నా 3) రియాద్ 4) జకార్తా

**సమాధానాలు:** 1-2; 2-3; 3-3; 4-1.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net